# వాస్తవం

ఆదివారం 31.05.2026

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# రైతు ముసుగులో కేసీఆర్ రాజకీయం

సీఎం

## రేవంత్ రెడ్డి



తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.


వివరాలు 9లో


# బూతులు, బురదే రేవంత్

ఒక్కటంటే ఒక్క పని చేసిండా..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు.



ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద..

ఇప్పుడు నోరు తెరిస్తే బురద

వచ్చేది బీఆర్ఎస్ సర్కారే

కేటీఆర్ మండిపాటు

ఇవాళ కాంట్రాక్టులు ఇస్తున్నది కేవలం ఇద్దరికే.. ఈ రాష్ట్రంలో కాంట్రాక్టులు వస్తున్నయంటే రేవంత్ రెడ్డి బావమరిదికి .. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకుకు.. తప్ప ఇంకో వేరే మనిషికి వచ్చిందా..?


వివరాలు 9లో


# అభిషేక్ బెనర్జీపై గుడ్లు,రాళ్లతో దాడి

### ‘చోర్ చోర్’ నినాదాలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌కు చెందిన టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి జరిగింది. ఎన్నికల అనంతర హింసాకాండ బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వెళ్లిన ఆయనపై కోడిగుడ్లు, రాళ్లు విసిరారు. ‘దొంగ దొంగ’ అంటూ స్థానిక బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. శనివారం సోనార్ పూర్ ప్రాంతాన్ని అభిషేక్ బెనర్జీ సందర్శించారు. ఎన్నికల అనంతర హింసాకాండ బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు అక్కడకు చేరుకున్నారు.కాగా, స్థానికులైన బీజేపీ కార్యకర్తలు అభిషేక్ బెనర్జీని అడ్డుకున్నారు. ఆయనపై కోడిగుడ్లు, రాళ్లు విసిరారు. ‘దొంగ దొంగ’ అంటూ ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో అభిషేక్ బెనర్జీ హెల్మెట్ ధరించగా, సెక్యూరిటీ సిబ్బంది ఆయనకు రక్షణగా నిలిచారు.మరోవైపు తనపై జరిగిన దాడికి బీజేపీనే కారణమని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. ‘ఇదంతా బీజేపీ ప్రాయోజితం. వాళ్లు ఏం చేశారో చూడండి. వాళ్ల ప్రజాస్వామ్యానికి ఉదాహరణ ఇదేనా. నెల కూడా కాలేదు. పోలీసులు ఎక్కడా కనిపిం చడం లేదు’ అని విమర్శించారు.తన పర్యటన గురించి ముందస్తు సమా చారం



అందించినప్పటికీ, తగినంత భద్రత కల్పించలేదని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. ‘పోలీసులు, భద్రతా బలగాలు ఇక్కడ భద్రత కల్పించేంత వరకు నేను ఇక్కడి నుంచి కదలబోను. వారు ఈ ఇంటిని ధ్వంసం చేయడా నికి ప్రయత్నిస్తున్నారు. అంతేకాక నన్ను చంపాలని చూస్తున్నారు’ అని అన్నారు.

# పట్టణ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

తొలి విడతగా లక్ష, మలి విడతలో మరో లక్ష.

ఏడాదిలోగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన




వివరాలు 9లో


# సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవ ఎన్నిక

కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టడానికి మార్గం సుగమమైంది. శనివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కర్ణాటక అసెంబ్లీ కాన్ఫరెన్స్ హాల్లో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ పేరును సిద్ధరామయ్య ప్రతిపాదించారు. ఎమ్మెల్యేలు సమర్థించడంతో ఏకగ్రీవంగా డీకే ఎన్నిక జరిగింది. పార్టీ కేంద్ర పరిశీలకుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. సీఎల్పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పార్టీ కర్ణాటక వ్యవహారాల ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.దీనికి ముందు సీఎల్‌పీ సమావేశానికి డీకే బయలుదేరినప్పుడు.. ఆయన అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. ముఖ్యమంత్రిగా ఈనెల 3న ప్రమాణస్వీకారం చేయనున్నారా అని మీడియా అడిగినప్పుడు ‘థర్డ్ థర్డ్’ అంటూ డీకే సమాధానమిచ్చారు. అనంతరం సీఎల్పీ సమావేశం కోసం విధాన సౌధకు చేరుకున్నారు. విధాన సౌధ మెట్లకు నమ్మస్కారం చేసిన అనంతరం లోపలకు అడుగుపెట్టారు.



# ఒక్క పరీక్షను నిజాయితీగా నిర్వహించలేదు

### విద్యా వ్యవస్థను మోదీ నాశనం చేశారు : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** ఒక్క పరీక్ష కూడా నిజాయితీగా నిర్వహించలేదని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ  విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ‘సమస్త విద్యా వ్యవస్థను’ పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. శనివారం దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణలో ఆలస్యం జరిగింది. రాహుల్ గాంధీ దీనిపై స్పందించారు. ‘నీట్, సీబీఎస్ఈ, ఎస్ఎస్‌సీ, ఇప్పుడు క్యూట్. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థు లు. ఒక్క పరీక్ష కూడా నిజాయితీగా నిర్వహించలేదు’ అని విమర్శించారు. ‘విశ్వ గురు’ అనే వాదనలను సవాల్ చేశారు. ప్రధాని మోదీ సమస్త విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. ‘మీరు ఏ తరం భవిష్యత్తును నాశనం చేస్తు న్నారో, అదే తరం మిమ్మల్ని జవాబుదారీగా నిలబెడుతుంది’ అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, సీయూఈటీ ఆలస్యం జాతీయ స్థాయి పరీక్షల నిర్వహ ణలో మరో వైఫల్యమని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకురాలు, ఢిల్లీ మాజీ సీఎం అతిషి విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర స్థాయి లో మండిపడ్డారు. మరోవైపు ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ కూడా దీనిపై స్పందిం చారు. అతిషి పోస్ట్‌ను ఆయన షేర్ చేశారు. ‘దేశానికి విద్యావంతుడైన ప్రధాని కావాలి’ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ విశ్వవిద్యా లయం ప్రకారం ప్రధాని మోదీకి మాస్టర్స్ డిగ్రీ ఉన్నదని ఎద్దేవా చేశారు.అలాగే జాతీయ స్థాయి పరీక్షల్లో పదే పదే జరుగుతున్న సంస్థాగత వైఫల్యాలపై ప్రధాని మోదీ మౌనం వీడాలని ప్రతిపక్షాలు కోరాయి. విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

# ఆపరేషన్ సింధూర్ 2.0కు సైనిక దళాలు సిద్ధం

### ఆర్మీ చీఫ్

**న్యూఢిల్లీ:** ఒకవేళ అవసరమైతే ఆపరేషన్ సింధూర్ 2.0 చేపట్టేందుకు సైనిక బలగాలు సిద్ధంగా ఉన్నట్లు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. ఆధునిక యుద్ధ రీతుల్లో ఆరితేరేందుకు త్రివిధ దళాలు సన్నద్ధం అవుతున్నాయని ఆయన అన్నారు. భూమి, ఆకాశం, సముద్రంలో అత్యాధునిక రీతిలో సైనిక సామర్థ్యాన్ని పెంచుకుంటున్నట్లు చెప్పారు. పుణెలో జరిగిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉద్రిక్తల పరిస్థితులు తాత్కాలికంగా అదుపులో ఉన్నా.. కానీ రాబోయే దశకు చెందిన యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు త్రివిధ దళాలు భీకరంగా రెఢీ అవుతున్నట్లు ఆయన చెప్పారు. భవిష్యత్తులో జరగబోయే యుద్ధాలు కేవలం సంప్రదాయ రీతికే పరిమితం కావు అని, సైబర్.. ఎలక్ట్రోమ్యాగ్నటిక్, కాగ్నిటివ్ డోమెయిన్లలోనూ యుద్ధ ప్రభావం ఉంటుందని ఆర్మీ చీఫ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ తన సత్తా చాటిందన్నారు. సైనిక దళాలు చాలా కచ్చితత్వంతో అటాక్ చేయగలవని నిరూపించామన్నారు. యుద్ధ క్షేత్రంలో జరుగుతున్న మార్పుల పట్ల ఆర్మీ జాగ్రుతతో ఉందని, భవిష్యత్తుకు తగ్గట్లుగా అన్ని దళాలు ఆధునిక విధానంలో సమాయత్తం అవుతున్నాయని అన్నారు. మార్పుల్లో భాగంగా దివ్యాస్త్ర బ్యాటరీలు, శక్తిమాన్ రెజిమెంట్స్, భారత్ బెటాలియన్స్‌తో పాటు ఇతర టెక్నాలజీ ఆధారిత సైన్యాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అన్ని అకాడమీల్లో డ్రోన్ల వినియోగంపై శిక్షణ జరుగుతోందన్నారు. ఎన్డీఏ శిక్షణా కేంద్రంలో భారీ డ్రోన్లు, సిములేటర్లతో ఎన్డీఏ క్యాడెట్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంలోనూ ముందంజలో ఉన్నట్లు జనరల్ ద్వివేది తెలిపారు. ఓఓడీఏ.. అబ్జర్వ్, ఓరియంట్, డిసైడ్, యాక్ట్ చక్రాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఏఐ ఆధారిత సేవల వినియోగాన్ని పెంచుతున్నట్లు చెప్పారు.



వాస్తవం



# ఉల్లాస్ విజేతలకు సన్మానం

## మహిళా సాధికారతపై అవగాహన ర్యాలీ




వాస్తవం : కాటారం
కాటారం మండలంలోని జీవనజ్యోతి మండల సమాఖ్య (సెర్ప్) ఆధ్వర్యంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి పర్జాన నాయకత్వంలో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టి మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు.ర్యాలీలో పాల్గొన్న మహిళలు మహిళా సాధికారత, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం "అమ్మకు అక్షరమాల--ఉల్లాస్" కార్యక్రమంలో భాగంగా చదువును మధ్యలో నిలిపివేసి, తిరిగి విద్యను కొనసాగించి విజయవంతంగా పరీక్షలు రాసిన మహిళలను అభినందించారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళల్లో ఉత్తమ అభ్యాసకులుగా నిలిచిన గారేపల్లి గ్రామానికి చెందిన బండెల కళ, ఆదివారంపేట గ్రామానికి చెందిన దానం భాగ్యలక్ష్మిని మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారి పట్టుదల, కృషిని ప్రశంసిస్తూ ఇతర మహిళలు కూడా విద్యాభ్యాసం వైపు అడుగులు వేయాలని సూచించారు.ఈ సందర్భంగా సెర్ప్ ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, రుణ సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, ఆదాయ వనరుల పెంపు, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల గురించి సభ్యులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని మండల సమాఖ్య ప్రతినిధులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, సీసీలు, అకౌంటెంట్, ఆపరేటర్, మండల సమాఖ్యఆఫీస్ బేరర్లు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యత చాటుకున్న యువ నాయకుడు బిర్రు రాజు

## 50 కిలోల బియ్యం అందజేత, కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ



వాస్తవం : వర్ధన్నపేట
వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గద్దం సాయిలు అనారోగ్యంగా మృతి పై గ్రామస్తులు తీవ్ర శోకంలో ఉన్నారు. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బిర్రు రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు బిర్రు రాజు బాధిత గద్దం సారమ్మను భర్త గద్దం సాయిలు కుటుంబ సభ్యులను కలిసి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని 50 కిలోల బియ్యం కుటుంబానికి అందజేయడం ద్వారా తన సామాజిక బాధ్యతను చూపించారు. ఆయన బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, సాంస్కృతిక సేవా కళాకారుడు బిర్రు సురేందర్, వార్డు సభ్యులు మరిపట్ల ప్రశాంత్, ఆరెల్లి నాగరాజు, కమిటీ సభ్యులు బిర్రు చంద్రయ్య, బిర్రు గోపాల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక గ్రామస్తులు పాల్గొని కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

# ఇల్లందలో ఘనంగా అంగన్‌వాడీ 'బడిబాట' కార్యక్రమం



వాస్తవం : వర్ధన్నపేట
వర్ధన్నపేట పరిధిలోని ఇల్లంద గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో "మన ఊరు మన అంగన్‌వాడీ" నినాదంతో బడిబాట కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించటానికి తోడ్పడ్డారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య హాజరయ్యారు. సర్పంచ్ ఆయన చేతుల చేత చిన్నారులకు స్లేట్లు, బలపాలు పంపిణీ చేసి శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం (ఓనమాలు) నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందిస్తున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను నియమావళలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని నేను కోరుతున్నాను"ని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిడిపిఓ డిబోరా, పంచాయతీ కార్యదర్శి శంకర్రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, స్థానిక అంగన్‌వాడీ టీచర్లు మరియు ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. వారు పిల్లల పనితీరును పరిశీలించి అభినందనలు తెలిపారు.బడిబాట కార్యక్రమంతో పాటు అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు మరియు పిల్లలు కలిసి గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొనిన వారు అంగన్‌వాడీ విద్యా, పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలపుతూ పల్కార్డులు ఉంచుకుని సందేశాల ప్రచారం చేశారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో తల్లిదండ్రులు బలవంతంగా హాజరై, తమ పిల్లల అక్షరాభ్యాసంలో చూపిన పురోగతిపై ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమం చివరలో చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేయడం ద్వారా ఉత్సవాత్మక వాతావరణంలో కార్యక్రమం ముగిసింది. గ్రామవాసులు అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు.స్థానిక అధికారులు కూడా గ్రామ ప్రాథమిక సంస్థలతో సమన్వయం నెలకొల్పి పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వరి కొయ్యలకు నిప్పు పెడితే చర్యలు



వాస్తవం : తిరుమలగిరి
తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో శనివారం నాడు ఓ పంట పొలంలో రైతులకు వరి కొయ్యలను కాల్చడం వలన కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు వరి పంట కోతలు పూర్తయినంక వరికొయ్యలను కాల్చడం వలన పర్యావరణంతో పాటు నేల లో ఉండే పంటకు మేలు చేసే కొన్ని రకాల జీవరాశులు నాశనం అవుతాయని తెలిపారు. తద్వారా పంటదిగుబడి తగ్గుతుందని, దానికోసం ఎరువుల వాడకం పెరుగుతుందన్నారు. అంతేకాకుండా వరి కొయ్యలను కాలిస్తే జీవో నెంబరు 27 ద్వారా పర్యావరణ నష్టంగా 5 వేలు నుండి 25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ముందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్సై వెంకట్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ యాకూబ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి, తొండ గ్రామ సర్పంచి బాషమల్ల స్వాతి, ఉప సర్పంచ్ వెంకన్న,వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# కాటారంలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



వాస్తవం : కాటారం
కాటారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 57 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి ప్రయాణికులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీధర్ బాబు రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు తీసుకువస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. అలాగే మంథని నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు సాధించి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నారని తెలిపారు.రానున్న రోజుల్లో శ్రీధర్ బాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్ర, దేశ స్థాయిలో ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Regd 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# క్రైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఆవిర్భావం




వాస్తవం : గోదావరిఖని

KINDS ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తబిత ఆశ్ర మం పిల్లలకు స్కూల్ కిట్ల పంపిణీ KINDS ఇనిషియేటివ్ ఫౌండేషన్" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు ఉచిత స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని తబిత అనాథ ఆశ్రమంలోని పిల్లలకు ఈ కిట్లను అందజేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం ప్రాజెక్ట్ సిడి పిఒ అలేఖ్య పటేల్ చేతుల మీదుగా ముందుగా స్వచ్ఛంద సంస్థ యొక్క పోస్టర్ను ఆవిష్కరించారు తర్వాత తదుపరి పిల్ల లకు కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఉన్నత ఆశయంతో ఖ×దీణా ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అనాథ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేలా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్ర మాలు జరగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కార్య క్రమంలో దయానంద్ గాంధీ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఈ యొక్క తబితాలో ఆశ్రమంలో ఆవిర్భవిం చడం శుభసూచకమని క్రైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ మరె న్నో కార్యక్రమాలు నిర్వహించాలని వారిని ప్రత్యేకంగా అభి నందించడం జరిగింది అదేవిధంగా నంది మేడారం స్కూల్ ప్రిన్సిపాల్ అయినటువంటి పద్మ కూడా మాట్లాడుతూ ఇ లాంటి కార్యక్రమాలను ఇలాంటి పిల్లల మధ్యల నిర్వహించ డం మంచి ఆలోచన అని ఇక ముందు ముందు ఇలాంటి కా ర్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని వారికి మా వంతు సహకా రం అందిస్తామని వచ్చిన అతిథులు తెలియజేయడం జరిగిం ది. KINDS ఇనిషియేటివ్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడు తూ.. "విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి విద్యాభ్యాసా నికి మా వంతు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతోనే పది వేల రూపాయల విలువ గల నాణ్యమైన నోట్‌బుక్స్ మరియు స్టేషనరీ పెన్నులు పెన్సిళ్లు ఇవ్వడం జరుగుతుందని అని తెలి పారు భవిష్యత్తులో విద్య ఆరోగ్యం మరియు సామాజిక సేవా రంగాల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్ల డించారు. ఈ కార్యక్రమంలో క్రైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ డైరెక్టర్స్. సుంచరి రాజశేఖర్ మిట్టపల్లి లిటిల్ గుంటి రవికు మార్ గజ్జల ప్రవీణ్ తోపాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ తో పాటు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన రామగిరి మండల వాసి కన్నూరి కృపావరం




వాస్తవం : రామగిరి

పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం ఆదివారంపేట గ్రామా నికి చెందిన కన్నూరి కృపావరం గిన్నిస్ వరల్డ్ రికార్డు సా ధించారు. గత ఫిబ్రవరి 2న హైదరాబాద్లోని జొరాస్టియన్ క్ల బ్ లో గిన్నిస్ బుక్ ప్రతినిధుల ఆధ్వర్యంలో హల్లెల్ మ్యూ జిక్ స్కూల్ సమన్వయంతో జరిగిన సంగీత కార్యక్రమంలో 22 దేశాల నుంచి సుమారు 2000 మంది కీబోర్డు సంగీత వాయిద్యకారులు ఏకకాలంలో ప్రదర్శన నిర్వహించారు. అం దులో ప్రతిభ కనపరచిన కొంతమందిని గిన్నిస్ వరల్డ్ రికా ర్డుకు ఎంపిక చేశారు. అందులో రామగిరి మండలం ఆదివా రంపేట గ్రామానికి చెందిన కన్నూరి కృపావరం గిన్నిస్ వ రల్డ్ రికార్డు సాధించడం ఎంపికవ్వడం విశేషం. ఎంపిక అ యిన కన్నూరి కృపావరం కు ఈనెల 29 శుక్రవారం నాడు హైదరాబాదులోని గచ్చిబౌలిలో గల విక్టరీ ఆడిటోరియంలో జరిగిన "గిన్నిస్ అచీవర్స్ మీట్" కార్యక్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు అగస్టిన్ దండంగి,గిన్నిస్ వ రల్డ్ రికార్డ్ సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్,మెడల్ అందజేశారు.

# చర్ల మండలంలో బి ఆర్ ఎస్ ఎంపీ నిధులతో 8 బోర్లు ప్రారంభం

### 12 లక్షలతో తాగునీటి సమస్యకు పరిష్కారం
### మళ్లీ రెండు సంవత్సరాల్లో
### బీ ఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది
### మండల కన్వీనర్ దొడ్డి తాతారావు




వాస్తవం : చర్ల

చర్ల మండలంలోని పలు పంచాయతీల్లో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు బీ ఆర్ ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర తన ఎంపీ నిధుల నుంచి 12 లక్షల రూపాయలతో 8 బోర్లను మంజూరు చేశారు. మొదటి విడతలో భాగంగా 7 బోర్లను శనివారం ప్రారంభించారు. బోర్ల ప్రారంభోత్సవం ముందుగా పూజారి గూడెం పంచాయతీలో గ్రామ మహిళల చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టించి బోరును ప్రారంభిం చారు. తరువాత లింగాపురం పాడు పంచాయతీలో ఆంజనే యస్వామి గుడి వద్ద గ్రామ పెద్దలతో ప్రారంభోత్సవం జరి గింది. మూడవది కేశవపురం పంచాయతీ రాళ్లగూడెం లో అ ంగన్వాడీ కేంద్రం వద్ద మాజీ సర్పంచ్ కోరం నాగేంద్ర బోరు ను ప్రారంభించారు. నాలుగవది కలివేరు పంచాయతీలో సర్పంచ్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బోరు ప్రారంభమైం ది. శుక్రవారం 3 పంచాయతీల్లో, శనివారం 4 పంచాయతీల్లో కలిపి మొత్తం 7 బోర్లు వేయగా, వేసిన ప్రతి బోరులోనూ నీ రు పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎండాకాల ంలో తాగునీటి సమస్యను తీర్చినందుకు బి ఆర్ ఎస్ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు, బి ఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ, "రెండో విడతలో నీటి ఎద్దడి ఎక్కు వగా ఉన్న మిగతా పంచాయతీలకు కూడా ప్రతిపాదనలు ఎ ంపీ కి పంపిస్తున్నాం. అని అడిగిన వెంటనే 8 బోర్లు మం జూరు చేసిన ఎంపీ రవిచంద్ర గారికి చర్ల మండల బి ఆర్ ఎస్ కమిటీ తరపున ధన్యవాదాలు" అన్నారు. రాష్ట్రంలో కా ంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని, కే సీఆర్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయన విమ ర్శించారు. "రాష్ట్రం అభివృద్ధిలో 10 సంవత్సరాలు వెనక్కి వె ళ్లింది. మళ్లీ 2 సంవత్సరాల తర్వాత కేసీఆర్ పాలన వస్తుం ది, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది" అని ఆయన ధీమా వ్య క్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కాకి అని ల్, తడికల బుల్లెబ్బాయి, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు అధి క సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి



వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని గంధ్రవానిగూడెం గ్రామానికి చెందిన బొబ్బిలి లింగయ్య గత కొన్ని నెలల క్రితం అనారోగ్య సమ స్యలతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల ల క్ష్మారెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ 34,500 రూపాయల చెక్కు మంజూరు కా వడంతో శనివారం బొబ్బిలి లింగయ్యకు ఆ చెక్కును మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఆయన వెంట గుండెబోయిన నాగరాజు, సత్తిరెడ్డి, సుధాకర్ రెడ్డి, బొబ్బిలి వెంకటయ్య,నర్సిరెడ్డి, పెదవెంకట్ రెడ్డి,చింతకుంట్ల వెంకట్ రెడ్డి, మహేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## రామగుండం కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ



వాస్తవం : గోదావరిఖని

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు స్థానిక లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యం లో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహంకాళి స్వామి హాజరై కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు మరి యు బట్టల ను పంపిణి చేసారు కొప్పుల శంకర్ మాట్లాడు తూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రిగా శ్రీధర్ బాబు ఎదగాలని కొప్పల శంకర్ కొనియాడారు ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్ ముస్కె రవికుమార్ మహమ్మద్ తాజ్ సీనియర్ న్యాయవాదు లు మేడ చక్రపాణి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వా లి ంగస్వామి మారేల్లి రాజిరెడ్డి,నాయిని ఓదెలు కార్పొరేటర్ చి దురాల నాగరాజు న్యాయవాదులు మరియు కాంగ్రెస్ కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




వాస్తవం



# మంత్రి శ్రీహరిని కలిసిన చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు

వద్ది పేట చెక్‌డ్యామ్ నిర్మించాలి
మంత్రికి చర్ల నేత వినతి
నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలి
ఇర్ప శ్రీనివాసరావు



వాస్తవం : చర్ల

చర్ల మండల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు శుక్రవారం హైదరాబాద్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరిని కలిశారు.ఈ సందర్భంగా మంత్రితో పలు కీలక అంశాలపై చర్చించారు. చర్ల మండలంలో నెల కొన్న రాజకీయ పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను మంత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు తీ సుకోవాలని కోరారు.ముఖ్యంగా వద్ది పేట చెక్‌డ్యామ్ నిర్మాణ ఆవశ్యకతను వివరించారు. చెక్‌డ్యామ్ పూర్తయితే రైతులకు సాగునీటి సమస్య తీరుతుందని, ఈ ప్రాజెక్టు కోసం మండల ప్రజలు కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్నారని మంత్రికి తెలిపారు. వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాల విక్రయాలను అరిక ట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పటిష్ట చర్యలు చే పట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవులు విజయభాస్కర్ రెడ్డి, సుందరి సురేష్ పా ల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు



వాస్తవం : కాటారం

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇటీవల చేసిన వ్యాఖ్యలను కాంగ్రె స్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మా ట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ అమలు చేయడంతో పాటు పండించిన పంటకు మద్దతు ధర, బోనస్ అందజేస్తోందని తెలిపారు. గ తంలో ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తడిసి మొలకెత్తడం, కొనుగో ళ్లలో కోతలు విధించడం వంటి ఘటనలు బీఆర్ఎస్ పాలన లోనే జరిగాయని గుర్తు చేశారు.ఈ ఏడాది గతంతో పోలిస్తే రెట్టింపు ధాన్యం దిగుబడి వచ్చినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముం దస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలు, గోదాములు సిద్ధం చేశారని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టే రాజకీయాలు మా నుకోవాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం సరికాదని పుట్ట మధుకు హితవు పలికారు.ఈ సమావేశంలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య,రాష్ట్ర మహిళా ఉపా ధ్యక్షురాలు అంగోతు సుగుణ, డీసీసీ ప్రధాన కార్యదర్శి అంగ జాల అశోక్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల వారోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



వాస్తవం : కాటారం

తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీ రుల వారోత్సవాల సందర్భంగా కాటారం మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ, మే 26న బెల్లి లలిత వ ర్ధంతి నుంచి జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వర కు అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూ న్ 2న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమురయ్య హాలులో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర క మిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల ముగింపు రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చే యడానికి ప్రజలు, ఉద్యమకారులు కృషి చేయాలని, రాష్ట్ర స దస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో టీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, జిల్లా ఉపాధ్యక్షురాలు కుడిమేత సరస్వతి, కార్మిక సంఘం రా ష్ట్ర నాయకుడు అయితే బాపు, జిల్లా నాయకుడు దారకొండ సూర్యశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



వాస్తవం : చందుర్తి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు భీమ రాజ్ కనకరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, ఇండస్ట్రీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, చందుర్తి ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్మశంకర్, కట్కూరి భూమయ్య, తిప్పని మల్లయ్య, చింతం ముత్తయ్య, కోట అనిల్, మర్రి సిసింద్రీ, పత్తిపాక రాజయ్య, మెంగని వెంకటరాజం, భీమారాజు ఆనం దం, తిప్పని పోశెట్టి, ఈదుల మల్లయ్య, గడ్డి కొప్పుల చింటు, బత్తుల శ్రీనివాస్, చింతం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు కుటుంబానికి పరామర్శ



బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ

వాస్తవం : మాడుగులపల్లి

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనం తరం విశ్రాంతి తీసుకుంటున్న మాడుగులపల్లి మండల మా జీ ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు కుటుంబ సభ్యులను బీఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు తనయుడు యువనాయకులు ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం కోల్పోవద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలుసుకొని శ్రీవిద్య రా జు కుటుంబం మొత్తం త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అవసరమైన సమ యంలో పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.ఆయన వెంట పొనుగోటి చొక్కారావు , మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మారుతి వెంకట్ రెడ్డి, స్థా నిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం




వాస్తవం : రామగిరి

శనివారం జి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొంది న జిఎం కార్యాలయం నందు డిప్యూటీ సూపరిండెంట్ ( పి.ఏ టు జి.యం) గా విధులు నిర్వహిస్తున్న ఎలిశెట్టి వి శ్వేశ్వర్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తో పాటు అధికారులు,ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సు మారు 37 సంవత్సరాలు వివిధ హోదాలలో పనిచేసి సం స్థ పట్ల విధేయతతో,అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వా రి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘం నా యకులు యం.రామచంద్ర రెడ్డి,కోట రవీందర్ రెడ్డి,అధికా రుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీ ర్ సుధాకర్ రెడ్డి,ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ఇంచార్జ్ ఎస్వో టుజియం పి.రాజారెడ్డి,పర్సనల్ విభాగాధి పతి బి.సుదర్శనం, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ,రా జేంద్ర కుమార్,ఐలయ్య,అఫ్జర్ భాష,ఆర్.రాజేశ్వరి,రవి చ రణ్,శ్రీ హర్ష తో పాటు ఇతర విభాగాల అధిపతులు,అధి కారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

వాస్తవం



# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మ దిన వేడుకలు

వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర .ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మ దిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీధర్ బాబు రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవ రెడ్డి ,అంతగిరి బాల పోచయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న,యువజన



కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ ఎం పి టి సి లు సర్పంచులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి యువజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మలతోవివోఏల నిరసన

వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలో వివోఏల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం 12వ రోజుకు చేరింది. వివోఏలు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట బతుకమ్మలతో నిరసన నిరసన వ్యక్తం చేశారు. గ్రామీణ మహిళా సంఘాల బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏల నెలకు 20వేల కనీస వేతనం చెల్లించాలని, పని భారం తగ్గించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, వివోఏలకు సాధారణ ఆరోగ్య భీమా, రెండు లక్షలు, ప్రభుత్వం తరపున ఇవ్వాలని, హెచ్ ఆర్ పాలసీ, కల్పించాలని ఈ సందర్భంగా మండల వివోఏల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేద



న వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ వో ఏ ల అధ్యక్షురాలు గొడుగు బాల లక్ష్మి కార్య దర్శి బంగారు అంజలి కోశాధికారి మహంకాళి ఉమారాని అన్ని గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ సహజం



**వేములవాడ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్**

వాస్తవం : వేములవాడ

ప్రతి ఉద్యోగులు పదవి విరమణ సహజమని వేములవాడ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ అన్నారు. వేములవాడ డిపో కార్యాలయంలో పదవీ విరమణ చేసిన బోనాల శ్రీనివాస్ ని డ్రైవర్ పులి కనుకయ్య గౌడ్, కండక్టర్ వంకాయల రాములు, సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల శ్రీనివాస్ ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే కాకుండా సేవకు కాదన్నారు.పదవీ విరమణ అనంతరం జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య ఉల్లాసంగా గడపాలని ఆకాంక్షించారు. వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు.తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు.ప్రయాణికుల కోసం అహర్నిశలు కృషి చేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని అన్నారు.అనంతరం ఆర్టీసీ ఉద్యోగులను సిబ్బంది సమక్షంలో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమం లో వేములవాడ డిపో సిబ్బంది డ్రైవర్ పులి కనుకయ్య, వంకాయల రాములు కుటుంబ సభ్యులు, కిష్టంపేట సర్పంచ్ మొకనపెల్లి దేవరాజు, నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, డాక్టర్ కరీం, బండ మల్లేశం, గంగుల పర్శరాములు, మ్యాదరి లక్ష్మీరాజం, కంబోజి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులు అభ్యసించాలి

**అనుకున్న ఉద్యోగాలు, రంగాల్లో స్థిరపడాలి**

**సోషల్ మీడియాను పరిమిత స్థాయిలో వినియోగించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**స్నేహ సంఘాల సభ్యులతో మాక్ పార్లమెంట్**

**హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు అభ్యసించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద స్నేహ (సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్ మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడో లేసెంట్) సంఘాల సభ్యుల ద్వారా మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు.ఈ సందర్భంగా స్నేహ సంఘాల విద్యార్థులు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీగా ఏర్పడి స్పీకర్ సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికల హక్కులు, విద్య, వివిధ సామాజిక అంశాలపై సుదీర్ఘ చర్చ చేశారు. అందరికీ ఆయా అంశాలపై అవగాహన వచ్చేలా చక్కగా వివరించారు.అమ్మకు అక్షరమాల కింద చదువు నేర్చుకున్న వారిని సన్మానించారు. మాక్ పార్లమెంట్ లో







ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు, షీల్డ్ అందించి.. అభినందించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6 న 99 రోజుల కార్యాచరణ ప్రకటించారని గుర్తు చేశారు. జూన్ 12 వరకు 10 థీమ్ లతో వివిధ శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి తాము ఎక్కడి నుంచి వచ్చినా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు కలెక్టర్లు, ఎస్పీలు, ఇస్రో, నాసా శాస్త్రవేత్తలుగా, డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని సూచించారు. అనుకున్న ఉద్యోగాలు, రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని తెలిపారు. పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, బెల్లం, ఖర్జూర, కోడిగుడ్లు, కూరగాయలు తినాలని సూచించారు. ప్రోటీన్, విటమిన్స్ ఎక్కువ తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు డ్రాప్ ఔట్ కావద్దని, ఉన్నత విద్యాభ్యాసం చేయాలని సూచించారు. స్నేహ సంఘాల విద్యార్థులు ఆరోగ్య, ఆర్థిక, తమకు వచ్చే సమస్యలపై చర్చించాలని తెలిపారు. ఆర్థిక విషయాలపై అవగాహన పొందాలని, బ్యాంక్ అకౌంట్ తీయడం, ఆర్థిక నిర్వహణపై నేర్చుకోవాలని సూచించారు. స్నేహ సభ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళలు, యువతులు, బాలికలు షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పిలుపు నిచ్చారు. స్కూల్, కాలేజ్, పని చేసే చోట మహిళలు, విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్లో సంప్రదించాలని సూచించారు.భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు. సోషల్ మీడియా ఖాతాలు పబ్లిక్ కాకుండా .. ప్రైవేట్ గా పెట్టుకుని వినియోగించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువునా దోచుకుంటున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు

## ప్రభుత్వం నిర్ణయించిన తూకం కంటే అదనపు రెండు కేజీల జోకుడు ప్రభుత్వం రైతుకు చెల్లించే హమాలీ డబ్బులు ఎటుపోతున్నయ్



వాస్తవం : తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల వ్యాప్తంగా ఐకేపీ, మెప్మా, పి ఏ సి ఎస్, ఆ ఖా ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరు రైతుల నడ్డివిరుస్తున్నట్టుగా ఉంది. ఓవైపు ప్రభుత్వం రైతులు పండించిన ప్రతీగింజ కొనుగోలు చేస్తాం అని చెప్పుకొంటున్నా, కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ శూన్యమనే చెప్పవచ్చును. నిర్వాహకుల నిర్లక్ష్య ధోరణితో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నదనేది వాస్తవం. సకాలంలో ధాన్యం తరలింపు జరగకపోవడంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా నత్తనడకన సాగుతోంది. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాసులు అనేకం పేరుకుపోయాయి. నిర్వాహకులు ధాన్యం తూకం వేసేటప్పుడు బస్తాకు 40 కేజీల మూడువందల గ్రాములు జోకాల్సి ఉండగా తరుగు పేరిట అదనంగా 2 కేజీల మూడు వందల గ్రాములు జోకుతున్నారని రైతులు మొత్తుకుంటున్న పరిస్థితి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోనె సంచులు, హమాలీ చార్జీలు చెల్లిస్తున్నప్పటికీ కాంటాలు వేసేటప్పుడు హమాలీ ఛార్జిల పేరిట రైతుల దగ్గర నుండి కింటాకు ఇరువై నుండి ముప్పై రూపాయలు వసూల్ చేస్తున్నారని రైతులు తెలిపారు. అంతేకాకుండా కుప్పకు రెండు బస్తాల ధాన్యం తీసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో కుమ్మక్కై ధాన్యం బస్తాలు దిగుమతి సమయంలో తరుగు పేరిట కింటాకు రెండు నుండి మూడు కేజీలు కోత విధిస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడుల భారంతో ఉన్న తమను రెండు సార్లు తీసే తరుగు మరింత నష్టాల్లోకి నెడుతోందని, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తేమ శాతం, తరుగు పేరుతో కాంటాలు ఆలస్యం చేస్తే అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు, తరలింపు వేగవంతం చేయాలని, మిల్లర్ల అక్రమ తరుగు దందాపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.ఇదిలా ఉండగా.!వ్యవసాయ మార్కెట్ లో కొంతమంది కమిషన్ దారులు రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన దాన్యాన్ని ఐకేపీ కేంద్రాల నిర్వకులతో చేతులు కలిపి వెంట వెంటనే లోడింగ్ చేపించి మిల్లులకు తరలిస్తున్న పరిస్థితులు చూడవచ్చును.

# ఇల్లంతకుంట పి ఎం జి ఎస్ వై రహదారి పనులను పునఃప్రారంభించాలని ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణకు వినతి



వాస్తవం : ఇల్లంతకుంట

హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ గారి నివాసంలో వెల్జిపూరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, తంగళ్ళపల్లి నుండి ఇల్లంతకుంట వరకు “ పి ఎం జి ఎస్ వై” పథకం కింద రోడ్డు విస్తరణ పనులకు ఆమోదం పొందినప్పటికీ వెల్జిపూరం నుండి రహీంఖాన్ పేట, వరకు పాత రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో మళ్లీ అధికారులు అంచనాలు సవరించి అనుమతుల కోసం తిరిగి పంపారు, కానీ 2022 సంవత్సరం నుండి అనుమతులు రాకపోవడంతో మధ్యలో నిలిచిపోయిన రహదారి పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా “ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ” సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని “పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క” దృష్టికి తీసుకువెళ్లి, రహదారి పనులు పునఃప్రారంభం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెల్జిపూరం గ్రామ సర్పంచ్ “నాయిని నవీన్ కుమార్” మాజీ సర్పంచ్ “గుండా వెంకన్న” ఏఎంసి డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్, వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గండికోట సురేష్, సీనియర్ నాయకులు చిలువేరు స్వామి రెడ్డి, సోమిరెడ్డి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తంగళ్ళపల్లి నుండి ఇల్లంతకుంట రహదారి ప్రాంత ప్రజలకు ఎంతో కీలకమైనదని,ఈ రహదారి నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు.

# కుల వివక్ష లేకుండా సోదరభావంతో మెలగాలి




వాస్తవం : మద్దూరు

మద్దూరు మండలం సలాఖపురం గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ గడిపె మౌనిక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు,ఈ సందర్భంగా సర్పంచ్ గడిపె మౌనిక మాట్లాడుతూ కుల వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం అందరినీ సమానంగా గౌరవిస్తామని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదాశివరావు, గిర్దావర్ కృష్ణ, కార్యదర్శి అశోక్, జీపీఓ సునీల్, ఉప సర్పంచ్ ఐలయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన షేక్ హైదర్ (57) అనే ఉపాధి హామీ కూలీ వడదెబ్బతో మృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... షేక్ హైదర్ ఎప్పటిలాగే ఉపాధి హామీ పనులకు వెళ్లారు. అయితే ప్రస్తుతం ఎండల తీవ్రత విపరీతంగా ఉండటంతో పనుల్లో ఉండగానే ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గమనించిన తోటి కూలీలు, కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేట ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నప్పటికీ, పరిస్థితి విషమించడంతో హైదర్ మృతి చెందారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో మామిడిపల్లి లో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడు షేక్ హైదర్‌కు భార్య మున్నీబీ, ఒక కుమారుడు షాహిద్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంపాదించే వ్యక్తి చనిపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. స్థానిక ప్రజాప్రతినిధులు వడదెబ్బతో మరణించిన షేక్ హైదర్ నిరుపేద కుటుంబానికి చెందినవాడని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా జినుకల ప్రభాకర్



వాస్తవం : మోత్కూర్

మోత్కూర్ మండలం దాచారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా ఐదవ సారి ఏకగ్రీవంగా జినుకల ప్రభాకర్ ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి కోపరేటివ్ ఇన్స్పెక్టర్ తరుణ్ ప్రకటించారు.ఉపాధ్యక్షులుగా సాధుల అంజయ్య,కార్యదర్శిగా జినుకల కిష్టయ్య, డైరెక్టర్లుగా సాదుల రాములు, జినుకల భిక్షం, జినుకల సత్తయ్య, ఇట్టబోయిన రామ్మూర్తి, గన్నెబోయిన రాజశేఖర్, మాటూరి నర్సయ్యలను ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన జినుకల ప్రభాకర్ గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా రాష్ట్ర డైరెక్టర్ గా పనిచేస్తూ సంఘ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి 5వ సారి తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఆయనకే పట్టం కట్టారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షులు జినుకల ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐదుసార్లు ఏకగ్రీవంగా తనను ఎన్నుకున్నందుకు సంఘము బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, ఎల్లవేళలా సంఘం అభివృద్ధి దిశగా చేస్తు అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జినుకల ప్రభాకర్ ను సభ్యులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# వరికొయ్యల నిప్పుతో పొలాల్లో అగ్నిప్రమాదం

## రంగంలోకి దిగిన సర్పంచ్, ఉప సర్పంచ్

వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామ శివారు లో వరికొయ్యలకు నిప్పు పెట్టడంతో అగ్నిప్రమాదం సంభవించి సుమారు ఐదెకరాల విస్తీర్ణంలోని మండుతున్న మంటలో పంట కోతల అనంతరం పొలంలో మిగిలిన వరికొయ్యలను శుభ్రం చేసే క్రమంలో ఎవరో నిప్పు పెట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి అదుపులోకి రాకుండా పోయాయి. మంటలు వ్యాపిస్తూ గ్రామ శివారులోని నివాస గృహాలకు చేరుకునే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందారు. వెంటనే గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సమాచారం అందించగా, వారు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నివాసాల్లోకి మంటలు రాకుండా గ్రామస్తులు వాటర్ ట్యాంకర్ల సాయంతో నీటిని



చల్లుతూ మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. అజాగ్రత్తగా వరికొయ్యలకు నిప్పు పెట్టడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, దీనివల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా పక్కనే ఉన్న ఇళ్లకు కూడా ప్రమాదం పొంచి ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రైతులు వరికొయ్యలను కాల్చే పద్ధతికి స్వస్తి పలికి, అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి

# బీఆర్ఎస్ నేత వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం

## కుటుంబానికి భరోసా కల్పించిన బీఆర్ఎస్ నేతలు

వాస్తవం : గోదావరిఖని

రామగుండం కార్పొరేషన్ 57వ డివిజన్ గోదావరిఖని తిలక్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గులాబ్ ముస్తఫా(అబ్బు) ఇటీవల గుండె పోటు తో మరణించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి శనివారం పార్టీ నాయకులతో కలిసి గులాం ముస్తఫా ఇంటికి వెళ్లారు కుటుంబాన్ని కలిసి సానుభూతి ప్రకటించారు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని అన్నారు ఇదే క్రమంలో ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సూచించారు ఫౌండేషన్ తరఫున తన వం



తుగా చేయూతను అందించినట్లు పేర్కొన్నారు ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహీద్ పాషా పోలాడి శ్రీనివాసరావు బూరుగు వంశీకృష్ణ చొప్పరి శ్రీనివాస్ పర్శ స్వాతి రాజకుమార్ కదర్ల శ్రీధర్ టాటా మ్యాజిక్ సది సార్ల ఉదయ్ కొండ సురేష్ జక్కుల ప్రేమ్ కుమార్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్మాన, సత్కారాలతో ప్రజల మధ్య

# పదవీ విరమణ పొందిన అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్ ముర్ మోడల్ అంగన్వాడి టీచర్‌గా పదవి విరమణ పెండ్యాల విమల సన్మాన సత్కారాలతో పదవి విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్ పెండ్యాల విమల మాట్లాడుతూ తాను స్వచ్ఛందంగా, ఉచితంగా ఒక టీచర్ గా ప్రభుత్వ ఉద్యోగం రాకముందు నుండి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి ఎంతో గొప్ప మేధావులుగా అంటే ఒక ప్రభుత్వ పోలీస్ అధికారిగా, ప్రభుత్వ రెవెన్యూ, వివిధ శాఖలలో ఉన్నత అధికారులుగా తయారుచేసి, ప్రభుత్వ టీచర్ గా అంగన్వాడి పాఠశాలలో చేరి సుమారు 43 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఒక ప్రభుత్వ ఉద్యోగి గానే కాకుండా అంగన్వాడి అంటేనే అమ్మబడి అనే విధంగా తనదైన శైలిలో ఎందరికో ఆసరాగా నిలిచి, అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వ కార్యక్రమాలను చేస్తూ, ప్రభుత్వం నుండి వచ్చే నిధులే కాకుండా, తన సొంత ఖర్చులతో ఎక్కువ ఖర్చు చేసి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలను పెద్ద మొత్తంలో జరుపుకుంటూ అంగన్వాడి కాదు అమ్మబడి అని తెలంగాణలోనే గొప్ప పేరు తెచ్చుకున్న గొప్ప మేధావి పెండ్యాల విమల పదవి విరమణ పొందుతున్నందుకు బాధగా ఉన్నప్పటికీ కూడా పదవి విరమణ అనేది ప్రభుత్వ ఉద్యోగికి ఎవరికైనా తప్పదు కావున పదవి విరమణ పొందడం జరుగుతుందని, నాపై ప్రేమతో అభిమానంతో వచ్చి నాకు శాలువాలతో, పూల బొఖ్యేలతో సన్మానించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరుగుతుందని పెండ్యాల విమల తెలిపారు. అలాగే పలువురు పెండ్యాల విమల చేసిన సేవలను తెలుపుతూ ప్రభుత్వ ఉద్యోగం కు ముందు నుండే గ్రామంలోని పేదలకు ఎన్నో రకాల సేవలు అందించడం జరిగిందని ఇప్పటికి కూడా ఆపద వచ్చిన వారికి, నిరుపేదలకు తన వంతుగా సహాయ సహ కారాలు అం



దించడం జరిగిందని రాబోయే కాలంలో కూడా వారి కుటుంబ సభ్యులతో కలిసి చల్లగా జీవించి, మరెందరో నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని, టీచర్ పెండ్యాల విమల కుటుంబ సభ్యులతో చల్లగా ఉండి, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ ప్రజలు తదితరులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల ప్రజాపరిషత్ అధికారి గాంభిరావుపేట తిరుపతి, గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప -శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి- లత దంపతులు పెద్దపల్లి పిడి వేణుగోపాలరావు, సిడిపిఓ అలేఖ్య పటేల్, సిడిపిఓ స్వరూప రాణి, కార్యదర్శి ఎస్. కమల, అంగన్వాడీ టీచర్స్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, కుక్కల గూడూరు మాజీ ఎంపీటీసీ బొడ్డు రాయమల్లు, శివాలయ ఆలయ కమిటీ అధ్యక్షులు బియ్యాల సుధాకర్, నిర్మల్ కాలేజీ లెక్చరర్స్ బృందం, అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల- సత్యనారాయణ శర్మ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన ఏనుగు

# జితేందర్ రెడ్డి ఘనంగాసన్మానించిన బిజెపి నాయకులు



వాస్తవం : మోత్కూర్

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన శ్రీ ఏనుగు జితేందర్ రెడ్డి సన్మానించిన మోత్కూరు బిజెపి నాయకులు, సన్మానించిన వారిలో జిల్లా నాయకులు గౌరా శ్రీనివాస్ , పోచం సోమయ్య, మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, కిసాన్ మోర్చా మోత్కూర్ మండల అధ్యక్షులు భీమిడి తిరుమలరెడ్డి, పనగబండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేష్ మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్,తదితరులు పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ కంట మహేశ్వర స్వామి సురమాంబతల్లి

# కళ్యాణ మహోత్సవ వేడుకలు



వాస్తవం : మోత్కూర్

మోత్కూర్ బిక్కేరు వాగు గుంటి వద్ద శ్రీ కంట మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు పురస్కరించుకుని శనివారం గౌడ కులస్తులు సామూహికంగా డప్పుచప్పుళ్ల నడుమ జల బిందెలతో ప్రదక్షిణగా ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించి జల బిందెలతో నీళ్లు పోశారు. ఘనంగా పూజలు చేశారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన

# నల్లమోతు సిద్ధార్థ



వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచ్ చింతమల్ల జనార్ధన్ తల్లి వెంకమ్మ మృతి చెందిన విషయం స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా తెలియడంతో వారి పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన వెంట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మారుతి వెంకట్ రెడ్డి, చింతమల్ల మోహన్ ,నక్క సైదులు ,పెరుమాళ్ళ వినయ్, బొమ్మకంటి మల్లేష్ నూకపంగా మనోజ్, గడ్డం కరుణాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పరిశీలన





వాస్తవం : సిరిసిల్ల

వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐ ఎం యూ, ఐసీయూ, ఎస్ఎన్ సీయూ, మెటర్నిటీ వార్డుల్లో పరిశీలించి.. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆరా తీశారు. చిన్నారి తో ఉన్న మహిళతో మాట్లాడారు. ఆసుపత్రికి ఎప్పుడు వచ్చారు? పాప ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు.ఐఎంయూ వార్డులో చికిత్స పొందుతున్న బాలుడు, బాలికతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో వచ్చారో.. ఆరా తీసి.. ఎక్కడి వరకు చదువుకున్నారు.అడిగి తెలుసుకున్నారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటీఐలో స్వయం ఉపాధి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారు పూర్తి వివరాలతో వెళ్లి కలవాలని తెలిపారు. కోర్సుల్లో ఉచిత విద్య ఉంటుందని, మంచి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్యులు సంతోష్, సుమన్ మోహన్ రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌గా పదోన్నతి పొందిన ఖాదర్‌ను సన్మానించిన మధుకర్



వాస్తవం : శంకరపట్నం

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం డిప్యూటీ తహసీల్దార్ ఖాదర్ మంచిర్యాల జిల్లా లో తహసిల్దార్ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊకంటి మధుకర్ ఖాదర్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కొమురవెల్లి మల్లన్న ఆలయ ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు



వాస్తవం : మద్దూరు

మద్దూరు(కొమురవెల్లి) శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో సుదీర్ఘకాలం విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందుతున్న స్థానాచార్యులు శ్రీ పడిగన్న బాలమణి-మల్లయ్య , సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రమాదేవి-సుదర్శన్ గౌడ్ లకు ఆత్మీయ అభినందన సభను ఘనంగా నిర్వహించారు.కొమురవెల్లిలోని శ్రీ మల్లికార్జున గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు, అభిమానులు పాల్గొని వారిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో వారి కృషిని కొనియాడారు.సిద్దిపేట జిల్లా లింగ బలిజ సమాజం అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించి ఆలయానికి మంచి పేరు తీసుకువచ్చారని, వీరి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికే ముగింపు కానీ సమాజ సేవకు కాదని,రాబోయే రోజుల్లోనూ ప్రజలకు మార్గదర్శకులుగా ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజలింగం, దేవాలయ మాజీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ ఏఈఓ బుద్ది శ్రీనివాస్ పాల్గొని అభినందనలు తెలిపారు. శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, అభిమానులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










# రైతు ముసుగులో కేసీఆర్ రాజకీయం

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మే 30:** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్తే, తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని



ఆక్షేపించారు. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం, హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బూతులు,బురదే

## రేవంత్ ఒక్కటంటే ఒక్క పనిచేసిండా.. ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద.. ఇప్పుడు నోరు తెరిస్తే బురద వచ్చేది బీఆర్ఎస్ సర్కారే : కేటీఆర్

**హైదరాబాద్:** ఇందిరా పార్క్ వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్లలో ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో 18 శాతం ఎస్సీలకు, 12 శాతం ఎస్టీలకు.. మొత్తం 30 శాతం ప్రభుత్వం కాంట్రాక్టుల్లో మీకే ఇస్తా అని చెప్పి గద్దెనెక్కిండు. కామారెడ్డిలో ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం వాటా అని చెప్పిండు. అంటే మొత్తం 72 శాతం వాటా.. ఈ రెండున్నరేళ్లలో రూపాయి టెండరు పిలిస్తే 72 పైసలు మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీలకే రావాలి. రేవంత్ రెడ్డి వచ్చాక 4 లక్షల కోట్లు అప్పు చేసిండు.. 4 లక్షల కోట్ల అప్పులో మొత్తం నాలుగు రూపాయలన్నా బీసీ,ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చినవా.. చెప్పే దమ్ముందా..? శ్వేతపత్రం ఇచ్చి దమ్ముందా..? అని ప్రశ్నించారు.తెల్లారి లేస్తే నోటికొచ్చిన సొల్లు వాగుడు.. నోటికొచ్చిన పనికిమాలిన మాటలు.. ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద.. ఇప్పుడు నోరు తెరిస్తే బురద.. అది తప్ప ఏం లేదు..బూతులు, బురద తప్ప ఒక్కటంటే ఒక్క పనిచేసిండా.. ఆలోచన చేయండన్నారు కేటీఆర్. కేసీఆర్ ఏమో అధికారులకు మీరు రొటీన్ ఫైళ్లు నా దగ్గరకు తీసుకురాకండి..చిన్న స్థాయిలో ఉండే చిన్న



కాంట్రాక్టర్లను ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కాపాడండి.. పైకి తీసుకురండి అని ఆయన అప్పజెప్తే నువ్వు పెద్ద పెద్ద మాటలు చెప్పి వచ్చి ఎవరికి ఇస్తున్నవ్ ఇయ్యాళ్ల కాంట్రాక్టులు...? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇవాళ కాంట్రాక్టులు ఇస్తున్నది కేవలం ఇద్దరికే.. ఈ రాష్ట్రంలో కాంట్రాక్టులు వస్తున్నయంటే రేవంత్ రెడ్డి బావమరిదికి .. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకుకు.. తప్ప ఇంకో వేరే మనిషికి వచ్చిందా..? వేరే ఏ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరుడికి వచ్చిందా.. మీరు ఆలోచన చేయాలన్నారు. మరి వాళ్లకే ఎందుకొస్తున్నయ్.. వాళ్లకు మాత్రమే కాదు. బీజేపీ వాళ్లకు కూడా వస్తున్నయ్. మన తెలంగాణలో కాంట్రాక్టులు బీజేపీ ఎంపీలకు కూడా వస్తున్నయ్. కేసీఆర్ ఉన్నన్ని రోజులు ఒక్క బీజేపీ ఎంపీకి కాంట్రాక్టులు రాలేదు. కానీ ఇయ్యాళ రేవంత్ రెడ్డి వచ్చినంక యంగ్ ఇండియా స్కూల్స్ అని పెడితే ఒక్క ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీకి కాంట్రాక్టు రాలే . కానీ బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి మాత్రం బ్రహ్మాండంగా వచ్చినయ్. అట్లాగే రేవంత్ రెడ్డి రోడ్లు టెండర్లు పిలిస్తే ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సోదరుడికి రాదు.. కానీ బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు మాత్రం రూ.1300 కోట్ల కాంట్రాక్టు వస్తదని మండిపడ్డారు.ఢిల్లీకి డబ్బులు పంపకపోతే సీటు గాయబ్.. అందరికీ తెలుసు.. మీకు.. నాకు.. వాళ్ల మంత్రులకు కూడా తెలుసు. సరే గద్దెనెక్కిండు నూరు రోజుల్లో ఆరు గ్యారంటీలు అన్నడు. ప్రతీ సంవత్సరం ఒక్కో పేద కుటుంబానికి రెండున్నర లక్షలు రూపాయలిస్తా అన్నడు.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అన్నడు. మరి నూరు రోజులంటివి.. ఇన్ని కథలు చెప్తివి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్రంలో మక్కలు, వడ్లు కొనుగోలు కాక రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇవాళ ఏ ఒక్క ఊరికైనా కాంగ్రెస్ వాళ్లు వెళ్లే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్లు ఎప్పుడు వస్తాయా, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టి, బొంద పెట్టాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలిపెట్ట కుండా ఎట్లా పోరాడారో, బడుగుల సమస్యలపై కూడా అలాగే పోరాడతా మన్నారు. బడుగు వర్గాల సమస్యలపై అధికారులకు, మంత్రులకు వినతిపత్రా లు ఇవ్వాలని, ఒకవేళ వాళ్ళు వినక పోతే భవిష్యత్తులో జంతర్ మంతర్ లేదా ఢిల్లీ వేదికగానైనా పోరాడుతా మన్నారు. 2028లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, నాడు 10 వేల మంది కాదు, దాదాపు 50 వేల మంది బడుగు, బలహీన వర్గాల యువకులను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యతను కేసీఆర్ తీసుకుంటారని కేటీఆర్ అభయమిచ్చారు.

# పట్టణ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

**తొలి విడతగా లక్ష, మలి విడతలో మరో లక్ష**

**ఏడాదిలోగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన**



**వాస్తవం , హైదరాబాద్, మే 30:**

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగేలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు.

**పేదవాని గుమ్మం వద్దకే ప్రభుత్వ పథకాలు..**

రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ – గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ సునీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్